# ఐతరేయ ఉపనిషత్తు

– డా. ఆకెళ్ళ విభీషణశర్మ

**ఉపోద్ఘాతము :**

అగ్రతాంబూలాన్ని అందుకొనే ఋగ్వేదభారతికి చెందిన ఐతరేయ ఉపనిషత్తు మూడు అధ్యాయాలతో విరాజిల్లుతోంది. మొదటి అధ్యాయంలో మూడు ఖండాలు, రెండు, మూడు అధ్యాయాల్లో ఒక ఖండం ఉన్నాయి. ఋగ్వేదంలో ఐతరేయ ఆరణ్యకవిభాగంలో 4-6 అధ్యాయాలుగా ఈ ఐతరేయ ఉపనిషత్తు — 33 మంత్రాలతో శోభిల్లుతోంది. **ప్రజ్ఞానం బ్రహ్మ** (3-3) అనే మహా వాక్యం ఈ ఉపనిషత్తుకు చెందిన మహోపదేశం.

**మొదటది శాంతిమంత్రం** – ఉన్నతమైన జీవనాన్ని కోరుకొనే వారికి ఆలోచనలు, వాటికి తగిన మాటలు ఏక సూత్రంగా ఉండాలి. తద్వారా పరమార్థాన్ని గ్రహించాలి. పరమాత్మ అనుగ్రహం గురువుకు – పరమాత్మ, గురువుల అనుగ్రహం నాకు చేకూరి, త్రివిధ తాపాలు తొలగాలని శిష్యుడు ప్రార్థించే మంత్రం.

ఇక అనేక ఉపనిషత్తులలో కనిపించే సృష్టివిచారమే ఈ ఉపనిషత్తులోని తొలి అధ్యాయ చింతన. అయితే ఈ చింతన ప్రతి పాదనలో ఎంతో వైవిధ్యం ఉంది. ఎల్లప్పుడూ ఉండే భగవానుడు నేను లోకాలను సృజించాలని అనుకొన్నాడు. అంభలోకం, మరీచిలోకం, మరలోకం, ఆపలోకాలను సృష్టించాడు. అందువల్ల అంభలోకానికి స్వర్గం ఆధారమయ్యింది. మరీచిలోకం అంటే కాంతి లోకాలతో నిండిన అంతరిక్షం.మరలోకం అనేది భూమి. భూమికి క్రింద ఉన్నది ఆపలోకం. పరమాత్మ ఇలా లోకాలను సృష్టించాడు. వీటికి రక్షకులను సృష్టించాలని సంకల్పించి, నీటి నుండి బ్రహ్మను (పురుషుడిని) సృష్టించాడు. భగవంతుడు తాను సృష్టించిన బ్రహ్మదేవుడి గురించి చింతన చేశాడు.

బ్రహ్మమునుండి విశ్వమూ, ప్రాణికోట్లు ఉద్భవించాయి. నాసికాపుటాలనుండి ముందుగా శ్వాస వచ్చింది. శ్వాస నుండి వాయువు ఉద్భవించింది. ఉద్భవించిన కన్నులు విచ్చుకొన్నాయి. వాటి నుండి చూపు వచ్చింది. చూపు నుండి సూర్యుడు వచ్చాడు. ఉత్పన్నమైన చెవులకు శబ్దగ్రహణ శక్తి చేకూరింది. దాని నుండి దిశలు వచ్చాయి. ఉద్భవించిన చర్మం నుండి వికసన, విచ్చుకొన్నప్పుడు వెంట్రుకలు, వాటి నుండి మూలికలు, చెట్లు ఉత్పన్నమయ్యాయి. ఆవిర్భవించిన హృదయం నుండి మనస్సు, మనస్సు నుండి చంద్రుడూ వచ్చారు. విచ్చుకొన్న బొడ్డు నుండి అపానమూ, అపానం నుండి మృత్యువూ ఉద్భవించాయి. జననేంద్రియం ఆవిర్భవించింది. దాని నుండి రేతస్సు, రేతస్సు నుండి నీరు ఉత్పన్నమయ్యాయి.

ఐతరేయంలోని మొదటి అధ్యాయం రెండవ విభాగం — ఉత్పన్నమైన ప్రకృతీ, మనిషీ పరస్పరం కలిసి జీవించే విధానాన్ని విశదపరిచింది. సృష్టించబడ్డ దేవతలు మహాజలాల్లోపడ్డారు. బ్రహ్మ వారిని ఆకలి దప్పులకు లోబరిచాడు. ఆకలి, దప్పికలు, బ్రహ్మదేవుని సమీపించి మేం ఇద్దరం నివసించడానికి ఒక స్థలాన్ని తెలియజేయండి అని అడిగాయి. బ్రహ్మదేవుడు దేవతల వద్దే ఆకలి దప్పికలకు ఆవాసం కల్పించాడు. వారి ఆహారంలో భాగస్వాములుగా చేశాడు. కనుక, ఏ దేవతకు నైవేద్యం సమర్పించినా. ఆకలి దప్పికలు వాటిలో పాలుపంచు కొంటాయి. దేవతలు బ్రహ్మను నివాసాన్ని, ఆహార సదుపాయాలను కోరారు. బ్రహ్మవారికి ఒక గోవును ఇచ్చాడు. ఇది మాకు చాలదని వారు చెప్పగా, గుర్రాన్ని ఇచ్చాడు. వారు ఇదీ తమకు చాలదని చెప్పగా ఒక పురుషుడిని ఇచ్చాడు. అప్పుడు పురుషుడు నిశ్చయంగా చక్కనిసృష్టి అని ప్రశంసించాడు.

పరమాత్మ లోకాన్ని సృజించి దానిని నిర్వహించడానికి దైవీ శక్తులను సృష్టించి, మనిషిని సృజించాడు. ఆహారం మనిషిలో నీటి ద్వారా వెళ్ళాకా, అన్ని అవయవాలకు

విభజన ఇచ్చే శక్తి అపానానికున్నది. లోకాన్ని, నడిపించడానికి దేవతలను, ఆహారాన్ని సృజించిన పరమాత్మ జీవుడిలో ఆత్మగా నెలకొన్నాడు. శరీర–ప్రాణ విభాగమైన జడపదార్థంలో, పరమాత్మ చైతన్య శక్తికై జీవుడి నడినెత్తి గుండా ప్రవేశించాడు. కనుక బ్రహ్మరంధ్రం (నడినెత్తి) ద్వారా ప్రాణం విడిచే జీవుడు అమరత్త్వ స్థితిని పొందుతాడు.

ఇలా ఆహారసృష్టి, పరమాత్మ జీవుడిలో ప్రవేశించడం. అనుభూతి, పరమాత్మ జీవునిలో నెలవున్నాడని చెప్పిన తరువాత ఈఉపనిషత్తులో అద్భుతమైన రీతిలో ప్రాణం ఎలా రూపొందుతుందో వివరించబడింది. మనిషి ప్రారంభంలో పురుషునిలో రేతస్సుగా ఉంటాడు. రేతస్సు సమస్త అవయవాల సారభూతమైన శక్తి. రేతస్సు ఎప్పుడు స్త్రీలో ప్రవేశపెడతాడో, అప్పుడు తనను శిశువుగా జన్మింపచేసుకొంటాడు. ఇది తొలిజన్మ. రేతస్సు స్త్రీలోని గర్భకోశంలో పోషించబడుతుంది. తల్లికడుపు నుండి శిశువుగా జన్మించడం మనిషి రెండవజన్మ. ఇహలోకంలో మంచి కార్యాలు చెయ్యడానికి కుమారుడు నియమించబడుతాడు. చేయవలసిన సత్కార్యాలు చేసిన తండ్రి వృద్ధుడవుతాడు. ఈ దేహం నుండి నిష్క్రమించి మళ్ళీ జన్మని పొందుతున్నాడు. ఇది అతడి మూడవ జన్మ. అంటే గర్భధారణ స్థితిలో తొలి జన్మ, శిశువు జననం రెండవ జన్మ. మరణానంతరం మరో పుట్టుక మూడో జన్మ. ఇక మూడవ అధ్యాయములో ఆత్మే పరమాత్మగా వివరించడం జరిగింది. శరీరం, ప్రాణం, జీవుడుగా తోచే ప్రాణిలో చైతన్య స్వరూపమే పరమాత్మ. జీవులకు కలిగించే ఇంద్రియ శక్తి పరమాత్మ. కనుక ఆత్మ విడిచిన శరీరం నిరర్థకం. ప్రాణానికి ఆత్మ, ఆత్మే ఆధారం, ఆత్మే భగవంతుడు, ఆత్మను అనుభూతితో గ్రహించగల వ్యక్తి అమరత్త్వస్థితిని పొందుతాడని ఈ ఉపనిషత్తు చక్కని వైజ్ఞానిక రీతిలో ప్రతిపాదించింది.

స్వస్తి

# ఐతరేయోపనిషత్

ఓం వాఙ్మే మనసి ప్రతిష్ఠితా మనోమే వాచి ప్రతిష్ఠితమావిరావీర్మ ఏధి
వేదస్యమ ఆణీస్థః శ్రుతం మేమా ప్రహాసీరనేనాధీతేనా హోరాత్రాన్
సందధామమ్యృతం వదిష్యామి సత్యం వదిష్యామి । తన్మామవతు
తద్వక్తారమవత్వవతు మామవతు వక్తారమవతు వక్తారమ్ ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ ఐతరేయోపనిషది ప్రథమాఽధ్యాయో ప్రథమః ఖండః**

ఓం ఆత్మావా ఇదమేక ఏవాగ్ర ఆసీన్నాన్యత్కించన మిషత్ ।
స ఈక్షత లోకాన్ను సృజాఇతి ॥ ॥ 1 ॥

స ఇమాల్లోకానసృజత. అంభోమరీచీర్మరమాపోఽదోమ్భఃపరేణదివం
ద్యౌః ప్రతిష్ఠాఽన్తరిక్షం మరీచయః పృథివీ మరో యా అధస్తాత్తా ఆపః ॥॥ 2 ॥

స ఈక్షతేమే ను లోకా లోకపాలాన్ను సృజా ఇతి॥ సోఽద్భ్య ఏవ
పురుషం సముద్ధృత్యామూర్ఛయత్ ॥ ॥ 3 ॥

తమభ్యతపత్తస్యాభితప్తస్య ముఖం నిరభిద్యత యథాఽణ్డం
ముఖాద్వాగ్వాచోఽగ్నిర్నాసికే నిరభిద్యేతాం నాసికాభ్యాం ప్రాణః
ప్రాణాద్వాయురక్షిణీ నిరభిద్యేతామక్షీభ్యాం చక్షుశ్చక్షుష ఆదిత్యః
కర్ణౌ నిరభిద్యేతాం కర్ణాభ్యాం శ్రోత్రం శ్రోత్రాద్దిశస్త్వఙ్నిరభిద్యత త్వచో
లోమాని లోమభ్య ఓషధివనస్పతయో హృదయం నిరభిద్యత
హృదయాన్మనో మనసశ్చంద్రమా నాభిర్నిరభిద్యత నాభ్యా
అపానోఽపానాన్మృత్యుః శిశ్నం నిరభిద్య తశిశ్నాద్రేతే రేతస ఆపః ॥ ॥ 4 ॥

**ఇత్యైతరేయోపనిషది ప్రథమాఽధ్యాయే ప్రథమః ఖంధః**

## అథ ఐతరేయోపనిషది ప్రథమాఽధ్యాయే ద్వితీయః ఖంఢః

తా ఏతా దేవతాః సృష్టా అస్మిన్మహత్యర్ణవే ప్రాపతన్
తమశనా పిపాసాభ్యామన్వవార్జత్ తా ఏనమబ్రువన్నాయతనం
నః ప్రజానీహి యస్మిన్ప్రతిష్ఠితా అన్నమదామేతి ॥ ॥ 1 ॥

తాభ్యో గామానయత్తా అబ్రువన్న వైనోఽయమలమితి
తాభ్యోఽశ్వమానయత్తా అబ్రువన్న వైనోఽయమలమితి ॥ ॥ 2 ॥

తాభ్యః పురుషమానయత్తా అబ్రువన్ సుకృతం బతేతి పురుషో
వావ సుకృతం. తా అబ్రవీద్యథాయతనం ప్రవిశతేతి ॥ ॥ 3 ॥

అగ్నిర్వాగ్భూత్వాముఖం ప్రావిశద్వాయుః ప్రాణో భూత్వానాసికే
ప్రావిశదాదిత్యశ్చక్షుర్భూత్వాఽక్షిణీ ప్రావిశద్దిశః
శ్రోత్రం భూత్వాకర్ణౌ ప్రావిశన్నోషధివనస్పతయో లోమాని భూత్వా
త్వచంప్రావిశంశ్చంద్రమా మనో భూత్వా హృదయం ప్రావిశన్మృత్యురపానో
భూత్వానాభిం ప్రావిశదాపో రేతో భూత్వాశిశ్నం ప్రావిశన్ ॥ ॥ 4 ॥

తమశనాపిపాసే అబ్రూతామావాభ్యామభిప్రజానీహీతి తే అబ్రవీదేతాస్వేవ
వాం దేవతాస్వాభజామ్యేతాసు భాగిన్యౌకరోమీతి. తస్మాద్యస్యైకస్యై
చ దేవతాయై హవిర్గృహ్యతే భాగిన్యావేవాస్యామశనాపిపాసే భవతః ॥ ॥ 5 ॥

## ఇత్యైతరేయోపనిషది ప్రథమాఽధ్యాయే ద్వితీయః ఖండః

## అథ ఐతరేయోపనిషది ప్రథమాఽధ్యాయే తృతీయః ఖండః

స ఈక్షతేమేను లోకాశ్చ లోకపాలాశ్చాన్నమేభ్యః సృజా ఇతి ॥ ॥ 1 ॥

సోఽపోఽభ్యతపత్తాభ్యోఽభితప్తాభ్యో మూర్తిరజాయత
యావైసా మూర్తిరజాయతాన్నం వై తత్ ॥ ॥ 2 ॥

తదేతదభిసృష్టం పరాజత్యజిఘాంసత్తద్వాచాఽజిఘృక్షత్
తన్నాశక్నోద్వాచా గ్రహీతుం. స
యద్ధైనద్వాచాఽగ్రహైష్యదభివ్యాహృత్య హైవాన్నమత్రప్స్యత్ ॥ ॥ 3 ॥

తత్ప్రాణేనాజిఘృక్షత్ తన్నాశక్నోత్ప్రాణేన గ్రహీతుం స
యద్ధైనత్ప్రాణేనాగ్రహైష్యదభిప్రాణ్య హైవాన్నమత్రప్స్యత్ ॥ ॥ 4 ॥

తచ్చక్షుషాఽజిఘృక్షత్ తన్నాశక్నోచ్చక్షుషా గ్రహీతుం స
యద్ధైనచ్చక్షుషాఽగ్రహైష్యద్దృష్ట్వా హైవాన్నమత్రప్స్యత్ ॥ ॥ 5 ॥

తచ్ఛ్రోత్రేణాజిఘృక్షత్ తన్నాశక్నోచ్ఛ్రోత్రేణ గ్రహీతుం స
యద్ధైనచ్ఛ్రోత్రేణాగ్రహైష్యత్,చ్ఛ్రుత్వా హైవాన్నమత్రప్స్యత్ ॥ ॥ 6 ॥

తత్త్వచాఽజిఘృక్షత్ తన్నాశక్నోత్త్వచా గ్రహీతుం స
యద్ధైనత్త్వచాఽగ్రహైష్యత్ స్పృష్ట్వాహైవాన్నమత్రప్స్యత్ ॥ ॥ 7 ॥

తన్మనసాఽజిఘృక్షత్ తన్నాశక్నోన్మనసా గ్రహీతుం స
యద్ధైనన్మనసాఽగ్రహైష్యద్ధ్యాత్వా హైవాన్నమత్రప్స్యత్ ॥ ॥ 8 ॥

తచ్ఛిశ్నేనాజిఘృక్షత్ తన్నాశక్నోచ్ఛిశ్నేన గ్రహీతుం స
యద్ధైనచ్ఛిశ్నేనాగ్రహైష్యద్విసృజ్య హైవాన్నమత్రప్స్యత్ ॥ ॥ 9 ॥

తదపానేనాజిఘ్నుక్షత్ తదావయత్ సైషోఽన్నస్య గ్రహో
యద్వాయురన్నాయుర్వా ఏష యద్వాయుః ॥ ॥ 10 ॥

స ఈక్షత కథం న్విదం మదృలే స్యాదితి స ఈక్షత కతరేణ ప్రపద్యా
ఇతి స ఈక్షత యది వాచాఽభివ్యాహృతం యది ప్రాణేనాభి ప్రాణితం
యది చక్షుషా దృష్టం యది శ్రోత్రేణ శ్రుతం యది త్వచా స్పృష్టం
యది మనసా ధ్యాతం యద్వపానేనాభ్యపానితం
యది శిశ్నేన విసృష్టమథ కోఽహమితి ॥ ॥ 11 ॥

స ఏతమేవ సీమానం విదార్యైతయా ద్వారా ప్రాపద్యత. సైషా
విదృతిర్నామ ద్వాస్తదేతన్నాఽన్దనం. తస్యత్రయ ఆవసథాస్త్రయః స్వప్నాః
అయమావసథోఽయమావసథోఽ యమావసథ ఇతి ॥ ॥ 12 ॥

సజాతో భూతాన్యభివ్యైక్షత్ కిమిహాన్యం వావదిషదితి. స ఏతమేవ
పురుషం బ్రహ్మ తతమమపశ్యత్. ఇదమదర్శమితీ 3 ॥ ॥ 13 ॥

తస్మాదిదన్ద్రో నామేదన్ద్రోహ వైనామ. తమిదంద్రం
సంతమింద్ర ఇత్యాచక్షతే పరోక్షేణ. పరోక్షప్రియా ఇవ
హి దేవాః పరోక్షప్రియా ఇవ హి దేవాః ॥ ॥ 14 ॥

## ఇత్యైతరేయోపనిషది ప్రథమాఽధ్యాయే తృతీయః ఖండః

## అథ ఐతరేయోపనిషది ద్వితీయోఽధ్యాయః ప్రథమః ఖండః

ఓం పురుషే హ వా అయమాదితో గర్భో భవతి యదేతద్రేతః ।
తదేతత్సర్వేభ్యోఽఙ్గేభ్యస్తేజః సంభూతమాత్మన్యేవాఽఽత్మానం బిభర్తి
తద్యదా స్త్రియాం సించత్యథైనజ్జనయతి తదస్య ప్రథమం జన్మ ॥ ॥ 1 ॥

తత్ స్త్రియా ఆత్మభూయం గచ్ఛతి యథా స్వమంగం తథా ।
తస్మాదేనాం న హినస్తి. సాఽస్యైతమాత్మా నమత్ర గతం భావయతి ॥ ॥ 2 ॥

సాభావయిత్రీ భావయితవ్యా భవతి । తం స్త్రీ గర్భంబిభర్తి । సోఽగ్రే
ఏవ కుమారం జన్మనోఽగ్రేఽధిభావయతి । స యత్కుమారం
జన్మనోఽగ్రేఽధిభావయత్యాత్మానమేవ తద్భావయత్యేషాం లోకానాం
సంతత్యా । ఏవం సంతతా హిమే లోకాస్తదస్య ద్వితీయం జన్మ ॥ ॥ 3 ॥

సోస్యాయమాత్మా పుణ్యేభ్యః కర్మభ్యః ప్రతిధీయతే ।
అథాస్యాయమితర ఆత్మాకృతకృత్యో వయోగతః ప్రైతి ।
స ఇతః ప్రయన్నేవ పునర్జాయతే తదస్య తృతీయం జన్మ ॥ ॥ 4 ॥

**తదుక్తమృషిణా గర్భేను** సన్నన్వేషామవేదమహం దేవానాం జనిమాని
విశ్వాశతం మా పుర ఆయసీర రక్షన్నధః శ్యేనో జవసా నిరదీయమితి ।
**గర్భ** ఏవైతచ్ఛయానో వామదేవ ఏవమువాచ ॥ ॥ 5 ॥
**(పాఠభేదః – యధాస్థానం గర్భిణ్యః)**

స ఏవం విద్వానస్మాచ్ఛరీరభేదాదూర్ధ్వ ఉత్క్రమ్యాముష్మిన్ స్వర్గే లోకే ।
సర్వాన్ కామానాప్త్వాఽమృతః సమభవత్ సమభవత్ ॥ ॥ 6 ॥

**ఇత్యైతరోపనిషది ద్వితీయోఽధ్యాయః**

**అథ ఐతరేయోపనిషది తృతీయోఽధ్యాయః ప్రథమః ఖండః**

ఓం కోఽయమాత్మేతి వయముపాస్మహే కతరః స ఆత్మా. యేన వా పశ్యతి యేన
వా శృణోతి యేన వా గంధానాజిఘ్రతి యేన వా వాచం వ్యాకరోతి యేన
వా స్వాదు చాస్వాదు చ విజానాతి ॥ ॥ 1 ॥

యదేతద్ధృదయం మనశ్చైతత్. సంజ్ఞానమాజ్ఞానం విజ్ఞానం ప్రజ్ఞానం మేధా
దృష్టిర్ధృతిర్మనీషా జూతిః స్మృతిః సంకల్పః క్రతురసుః కామో వశ ఇతి ।
సర్వాణ్యేవైతాని ప్రజ్ఞానస్య నామధేయాని భవంతి ॥ ॥ 2 ॥

ఏష బ్రహ్మైష ఇంద్ర ఏష ప్రజాపతిరేతే సర్వేదేవా ఇమాని చ
పంచమహాభూతాని పృథివీ వాయురాకాశ ఆపో జ్యోతీంషీత్యేతానీమాని
చక్షుద్రమిశ్రాణీవ. బీజానీతరాణి చేతరాణి చాండజాని చ జారుజాని చ
స్వేదజాని చోద్భిజ్జాని చాశ్వాగావః పురుషా హస్తినో యత్కించేదం ప్రాణి
జంగమం చ పతత్రి చయత్ర స్థావరం సర్వం తత్ప్రజ్ఞానేతం
ప్రజ్ఞనే ప్రతిష్ఠితం ప్రజ్ఞానేత్రోలోకః ప్రజ్ఞా ప్రతిష్ఠా ప్రజ్ఞానం బ్రహ్మ ॥ ॥ 3 ॥

స ఏతేన ప్రజ్ఞేనాఽఽత్మనాఽస్మాల్లోకాదుత్క్రమ్యాముష్మిన్స్వర్గే లోకే సర్వాన్
కామానాప్త్వాఽమృతః సమభవత్ సమభవదిత్యోమ్॥ ॥ 4 ॥

**ఇత్యైతరోపనిషది తృతీయోఽధ్యాయః**

ఓం వాజ్ మే మనసి ప్రతిష్ఠితా మనోమే వాచి ప్రతిష్ఠితమావిరావీర్మ ఏధి,,
వేదస్యమ ఆణీస్థః శ్రుతం మేమా ప్రహాసీరనేనాధీతేనా హోరాత్రాన్
సందధామమ్యృతం వదిష్యామి సత్యం వదిష్యామి ॥ తన్మామవతు
తద్వక్తారమవత్వవతు మామవతు వక్తారమవతు వక్తారమ్ ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి ఐతరేయోపనిషత్ సమాప్తః**